




TE TL/26/A2635

# DD9 వార్త

వాస్తవాలు పలుకు

తెలుగు దినపత్రిక








హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:82 | 04-08-2026 మంగళవారం | పేజీలు: 08 | వెల 3/-


## భద్రాచలం వద్ద సాధారణ స్థితికి చేరిన గోదావరి



6

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి



- మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ విజ్ఞప్తి

7

## రోటరీ సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం



- రోటరీ రివర్‌సైడ్ నూతన అధ్యక్షులు డా. మల్లంపాటి నరసింహారెడ్డి
- ప్రధాన కార్యదర్శి డా. పోతరాజు ప్రశాంత్
- భద్రాచలంలో ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణ

7



# నిమ్స్‌లో వెయ్యో రోబోటిక్ శస్త్రచికిత్స

- మూడేళ్లలో అరుదైన మైలురాయి.. వైద్య బృందాన్ని అభినందించిన మంత్రి దామోదర
- 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధి ద్వారా ఉచిత చికిత్సలు
- ప్రభుత్వ వైద్యరంగంలో అత్యాధునిక సాంకేతికతకు నిదర్శనమన్న మంత్రి

2

## నిమ్స్ వైద్య బృందానికి సీఎం అభినందనలు



- రెండున్న రేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంపై

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

హైదరాబాద్ నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తోపాటు వైద్య బృందం, నర్సింగ్

మిగతా 2వ పేజీలో..



## ఈయేడు కుంభ వృష్టి వర్షాలు తప్పవు

- ప్రాణనష్టం కూడా ఎక్కువే
- రంగం భవిష్య వాణిలో మాతంగి వెల్లడి

2

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

## కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపణ
- పోలీసు నియామకాలలోనూ ప్రభుత్వం విఫలమైందన్న విమర్శ
- యూత్ డిక్లరేషన్‌లోని హామీలపై సమాధానం కోరిన బీఆర్ఎస్
- సీఎం రేవంత్, రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్

3





## పుట్టిన గడ్డ రుణం తీర్చుకోండి..

## పెట్టుబడులతో రండి

- ప్రతీ కార్యక్రమంలో మీ వెన్నంటి ఉంటాం
- ఎన్నారైల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన ప్రత్యేక వ్యవస్థ
- ఆన్‌లైన్‌లో ఓటు హక్కు నమోదు చేసుకోండి: ప్రవాసులకు భట్టి విజ్ఞప్తి

**బాల్టిమోర్ (అమెరికా), ఆగస్టు 3, :**

అనేక కష్టనష్టాలకోర్చి ఖండాంతరాలు దాటి ఉన్నత శిఖరాలకు చేరుకున్న ప్రవాస భారతీయులు తాము సాధించిన విజ్ఞానాన్ని, మేధస్సును సొంత రాష్ట్రం, పుట్టిన గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్

మిగతా 2వ పేజీలో..

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో కొత్త కోణాలు

- ఇంట్లో సోదాల్లో మరో మహిళతో సంబంధాల ఆనవాళ్లు
- ల్యాప్‌టాప్, ఫోన్, ప్రేమలేఖలు స్వాధీనం
- 20 మందికి పైగా వాంగ్మూలాలు నమోదు చేసిన పోలీసులు

2





## కార్యాచరణతో పర్యావరణ అనుమతులు

- సుప్రీం తీర్పుతో నీటి ప్రాజెక్టులపై న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలక నుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- ప్రాధాన్యత జాబితాలో పాలమూరు, సీతారామ, డిండి, గౌరవెల్లి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే ప్రక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణతో ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి

మిగతా 3వ పేజీలో..

## అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి

టిఫైబర్ పనులను గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు సీఎస్ సంజయ్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 3 :**

రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ

మిగతా 2వ పేజీలో..



## నిమ్స్ వైద్య బృందానికి సీఎం అభినందనలు

**మొదటిపేజీ తరువాయి**

సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికిపైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్ ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో కొత్త కోణాలు

**హైదరాబాద్, ఆగస్టు 3 :**

మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి ఫిర్యాదుతో అరెస్టైన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. కేసు విచారణను వేగవంతం చేసిన పోలీసులు ఆయన నివాసంలో నిర్వహించిన సోదాల్లో కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. మరో మహిళతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది.

దర్యాప్తులో భాగంగా అశోక్‌నగర్‌లోని ఉదయ్ కృష్ణారెడ్డి నివాసాన్ని పోలీసులు తనిఖీ చేశారు. అక్కడ నుంచి ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌తో పాటు రెండు వ్యక్తిగత లేఖలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటి ఆధారంగా మరో మహిళతో ఆయనకు సన్నిహిత పరిచయం ఉన్న కోణాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు.

దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారంలో, వివాహితగా ఉన్న ఒక మహిళతో ఉదయ్ కృష్ణారెడ్డికి పరిచయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భర్త నుంచి విడిగా జీవిస్తున్న సమయంలో ఆమెకు ఉద్యోగ అవకాశాల విషయంలో సహకరించినట్లు, అనంతరం వ్యక్తిగత సంబంధాలు కొనసాగించేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అయితే దీనిపై పోలీసులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

కేసు నమోదు చేసిన మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి కూడా ఆ మహిళను కలిసి మాట్లాడినట్లు సమాచారం. తనకూ ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయని ఆమె తెలిపినట్లు విచారణ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అంశాన్ని కూడా పోలీసులు దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తున్నారు.

ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి సుమారు 20 మందికి పైగా వ్యక్తుల వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేశారు. ట్రైనింగ్ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదులు, ఇతర వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు. విచారణను నగర మహిళా భద్రతా విభాగం డీసీపీ లావణ్యనాయక్ జాదవ్ పర్యవేక్షిస్తున్నారు.

ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కొనసాగుతోంది. అవసరమైతే ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసు కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా విచారించేందుకు దర్యాప్తు సంస్థలు న్యాయపరమైన చర్యలు చేపట్టే అవకాశముంది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి వాస్తవాలు

## అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి

**మొదటిపేజీ తరువాయి**

బ్యాంకు గ్రూపునకు చెందిన డిజిటల్ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సోమవారం సమావేశమయ్యారు. డిజిటల్ ఇండియా వికసిత్ భారత్2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీసేవ కేంద్రాల ఆధునికీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు (ఏఐ), సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంకు అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. టిఫైబర్‌పై సమీక్ష అనంతరం టిఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై సమీక్షించారు. టిఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, టిఫైబర్ ఎండీ, సంబంధిత శాఖల అధికారులు

## లోపాలు లేని సమాచారం పొందుపరచాలి

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ నాణ్యతను మెరుగుపరచేందుకు ఫొటోలు లేకపోవడం, జన్మ తేదీ వ్యత్యాసాలు, లింగ వివరాల్లో పొరపాట్లు, సంతకాలలో లోపాలను సరి చేసి సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయన అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించిన ప్రతిపాదనలు, వాటి డిజిటలైజేషన్ పురోగతి, సంబంధిత అంశాలను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ముఖ్యంగా గైర్హాజరైన, నివాసం మార్చుకున్న, మరణించిన, నకిలీ ఓటర్ల జాబితాల పునఃపరిశీలన, విశ్లేషణ, నో మ్యాపింగ్ కేసులు, తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఉన్న అన్ని లోపాలను అత్యంత ఖచ్చితత్వంతో సరిదిద్దాలి. అన్ని ఏఎస్‌డీడీ కేసులను తుది నిర్ణయానికి ముందు పునఃపరిశీలించి సరైన వర్గీకరణ చేయాలి. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపు లేకుండా లేదా పొరపాటున తొలగించడం కాకుండా చర్యలు తీసుకోవాలి. లోపాలు గుర్తించిన సందర్భంలో రోల్ బ్యాక్ సదుపాయాన్ని వినియోగించి, రికార్డులను మళ్లీ పరిశీలించి అవసరమైన సవరణలు చేయాలి. బూత్ లెవల్ అధికారుల, బూత్ లెవల్ సూపర్వైజర్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల ద్వారా క్షేత్రస్థాయి ధ్రువీకరణను మరింత బలోపేతం చేయాలి. బూత్ లెవల్ అధికారులతో నిర్వహించిన సమావేశాల మినిట్స్‌ను, గుర్తింపు పొందిన పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సంతకాలతో సిద్ధం చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. 85 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు గల ఓటర్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి సంబంధించిన వ్యత్యాసాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడంతో పాటు, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలి. ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేం

# నిమ్స్‌లో వెయ్యో రోబోటిక్ శస్త్రచికిత్స

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

మూడేళ్ల వ్యవధిలో వెయ్యి రోబోటిక్ సహాయక శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా నిమ్స్ వైద్య బృందాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. ప్రభుత్వ వైద్యరంగంలో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. తక్కువ కాలంలోనే వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి చేయడం వైద్యులు, నర్సులు, సాంకేతిక నిపుణులు, ఇతర సిబ్బంది అంకితభావానికి నిదర్శనమని మంత్రి అన్నారు. ఈ ఘనత తెలంగాణ ప్రజారోగ్య రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు. నిర్వహించిన రోబోటిక్ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాల ద్వారా ఉచితంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నిమ్స్ సంచాలకుడు డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వివిధ విభాగాల వైద్య బృందాల సేవలను మంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. వినూత్న వైద్య విధానాలను అనుసరిస్తూ రోగులకు నాణ్యమైన చికిత్స అందిస్తున్న వారి కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సల ద్వారా సంక్లిష్ట ఆపరేషన్లలో మరింత ఖచ్చితత్వం సాధ్యమవుతుందని, రోగులు తక్కువ సమయంలో కోలుకునే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు తెలిపారు. ఈ సాంకేతికతను ప్రభుత్వ ఆస్పత్రుల్లో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. ప్రజారోగ్య రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి



## పుట్టిన గడ్డ రుణం తీర్చుకోండి.. పెట్టుబడులతో రండి

**మొదటిపేజీ తరువాయి**



కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా జరిగిన 19వ 'ఆటా' జాతీయ మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాక ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో దీటుగా తెలంగాణ రాష్ట్రం పోటీపడే స్థాయికి తీసుకెళ్తున్నామని, ఈ క్రమంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసులు ముందుకు రావాలని కోరారు. 'మీ కోసం సింగిల్ విండో విధానాన్ని ఏర్పాటు చేశాం. అన్ని అనుమతులు వెంటనే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పారిశ్రామికంగా, సామాజికంగా మీరు చేపట్టే ప్రతి కార్యక్రమంలో మేము వెన్నంటి ఉంటాం. మిమ్మల్ని ప్రత్యేకంగా ఆహ్వానించాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఇక్కడికి పంపించారు' అని డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగాణను 2047 నాటికి మ□డు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మలచాలనే స్పష్టమైన ప్రణాళికతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో నేడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వనరులను సద్వినియోగం చేస్తూ పాలన సాగుతోందన్నారు. పెట్టుబడులకు, పరిశ్రమలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం వేగంగా దూసుకెళ్తోందని వివరించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరానికి మణిహారంగా ఉన్న 56 కి.మీ మూసీ నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో సుందరీకరిస్తున్నామని, స్వచ్ఛమైన నీరు పారేలా ప్రక్షాళన చేసి నగర రూపురేఖలు మార్చబోతున్నామని వెల్లడించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం నేడు తెలంగాణకు పెద్ద ఆస్తులుగా మారాయని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ ఔటర్ రింగ్ రోడ్డును దాటి మిగతా జిల్లాలను కలుపుతూ ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) నిర్మిస్తున్నామని, వాటిని అనుసంధానం చేస్తూ కొత్తగా 36 రేడియల్ రోడ్లను ప్లాన్ చేశామని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు దీటుగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆ ప్రాంతాన్ని ఆనుకుని సరికొత్తగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రగతికి మానవ వనరుల అభివృద్ధే కీలకమని నమ్మిన ప్రభుత్వం అందుకోసం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు భట్టి తెలిపారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు సైతం అమెరికా దాకా ఎదిగి ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలన్న ఉద్దేశంతోనే ఒకేసారి వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బృహత్తర యజ్ఞంలో ప్రవాసులు భాగస్వాము

### ఎన్నారైల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన ప్రత్యేక వ్యవస్థ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు(ఎన్నారైలు), తెలంగాణలో ఉంటున్న వారి తల్లిదండ్రుల సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధత(లీగల్ స్టేటస్) కలిగిన ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే అంశం ప్రభుత్వ ఆలోచనలో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రవాసులు.. తమ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక వేదిక కావాలని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలో ఎక్కడున్న తెలంగాణ వాసులైనా తమ ఇబ్బందులను లేదా రాష్ట్రంలో ఉంటున్న తమ తల్లిదండ్రుల సమస్యలను ఈ ప్రత్యేక వ్యవస్థ దృష్టికి తీసుకొస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని ప్రవాసులకు గుర్తుచేశారు. తెలంగాణ పౌరులు ప్రపంచంలో ఏ నలుమూలల ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉందన్నారు. ప్రవాసులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విజ్ఞప్తి చేశారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా

- **రూ.కోటి బీమా చెక్కు అందజేసిన డీజీపీ**

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వి.చరణ్ కుమార్ కుటుంబ సభ్యులకు డీజీపీ సి.వి. ఆనంద్ రూ.కోటి బీమా చెక్కును అందజేశారు. మల్కాజిగిరి కమిషనరేట్ 2018 బ్యాచ్ కు చెందిన చరణ్ ఈగల్ ఫోర్స్ డిప్యూటేషన్ విధులు నిర్వహిస్తున్నారు. 2025 సెప్టెంబర్ 2223 తేదీల అర్ధరాత్రి విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా మహారాష్ట్రలోని దేవార్కర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కుడి కాలు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికంగా ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనల మేరకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించగా చికిత్స అనంతరం 2025 అక్టోబర్ 28న హాస్పిటల్‌నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఇంటికి చేరుకున్న కొద్ది సేపటికే అకస్మాత్తుగా కుప్పకూలి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు మళ్లీ యశోద హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యులు ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ షాండిల్య, ఎస్పీ రఘువీర్, అదనపు ఎస్పీ కృష్ణమూర్తి తదితర అధికారులు ఎస్బీఐతో సమన్వయం చేసి బీమా క్లెయిమ్ ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ

# ఈయేడు కుంభ వృష్టి వర్షా లు తప్పవు

**హైదరాబాద్, ఆగస్టు 3 :**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత సోమవారం భవిష్యవాణి(రంగం) వినిపించారు. మీరెవరూ నేను చెప్పింది ఏదీ ఆచరించడం లేదంటూ మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు నేను సంతోషంగా రాలేదు.. క్రోధంతో వచ్చానని అన్నారు. ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. నా విగ్రహం ప్రతిష్ఠ చేస్తానని మాట ఇచ్చి జరిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆపద వచ్చినా, ప్రమాదం వచ్చినా కాపాడుతున్నానని మాతంగి స్వర్ణలత తెలిపారు. కానీ మీరు చేసే చర్యలే నాకు ఆగ్రహం తెప్పిస్తున్నాయని అన్నారు. వావివరసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని, అలాంటి వారిని వదిలిపెట్టనని అన్నారు. వారిని పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ఈ ఏడాది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కుంభ వర్షాలు ఉన్నాయని మాతంగి భవిష్య వాణిలో చెప్పారు. అగ్నిప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ప్రాణనష్టం భారీగా జరుగుతుందన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొంతమంది కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని మాతంగి స్వర్ణలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదన్నారు. భవిష్యవాణితో ఈ బోనాల జాతర ముగియనుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రంగం అనంతరం అమ్మవారిని అంబారీపై ఊరేగించారు.



**మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం**

**-జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన**

మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిల ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆమె ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా జోగినిలను అవమానిం చారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకు సమాధానం చెప్పాలని శ్యామల డిమాండ్ చేశారు. పోలీసులు కనీసం జోగినిలని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు జోగినిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బ్యారికేడ్లు తొలగించుకుని జోగినిలు ఆలయంలోకి ప్రవేశించారు. జోగినిల ఆందోళనతో రంగం కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. ఆందోళనతో ఆలయం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండోమెంట్ ఉన్నతాధికారులు జోగినిలతో మాట్లాడి ఆందోళనను విరమించాలని మంత్రి పొన్నం కోరారు.

**జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు : మంత్రి పొన్నం**

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతోపాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో వారిని కోఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చేశారు.

# కార్యాచరణతో పర్యావరణ అనుమతులు

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతీ అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

**సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత**

సుప్రీంకోర్టు తాజా తీర్పులోని అంశాలను ప్రస్తావించిన ఉత్తమ్ గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీలించి సాంకేతిక, విధానపరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తీర్పు వెనుక రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా సాగించిన న్యాయపోరాటం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ తీర్పులోని న్యాయసూత్రాలను లోతుగా అధ్యయనం చేసి రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు అవి ఏ విధంగా వర్తిస్తాయో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**అంతర్రాష్ట్ర విభాగాన్ని మరింత బలోపేతం చేయాలి**

రాష్ట్ర సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటు చేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధనలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు.. ఇలా ప్రతీ అంశాన్ని సమగ్రంగా ఒకే రికార్డుగా పొందుపరచాలని ఆదేశించారు.

**ఏడు రోజుల నుంచి ఆరు నెలల వరకు స్పష్టమైన కార్యాచరణ**

పర్యావరణ అనుమతుల సాధనకు దశలవారీ కార్యాచరణను నిర్దేశించారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, అందుబాటులో ఉన్న పత్రాలు, రికార్డులన్నింటినీ ఏడు రోజుల్లో సమీకరించాలని ఆదేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన రికార్డులను 30 రోజుల్లో సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా ప్రక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. చట్టబద్ధ విధానాలు, సంబంధిత సంస్థల పరిశీలనకు లోబడి సాధ్యమైన ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల్లో పర్యావరణ అనుమతులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి నెలా ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

**రైతులు, నిర్వాసితుల హక్కులకు రక్షణ**

ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూములు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం.. ఈ మూడింటి మధ్య సమతుల్యత ఉండేలా కార్యాచరణ కొనసాగాలని సూచించారు.

**గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి**

గౌరవెల్లి ప్రాజెక్టును ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో నిర్వహణకు సిద్ధంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. పంపులను వినియోగంలోకి తీసుకొచ్చే సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే తనిఖీలు, పరీక్షలు, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను, ఎసఓపీలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాల్వ వ్యవస్థలను ఇంజినీరింగ్ బృందాలు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఉన్న అవరోధాలను గుర్తించి అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలరు. అసంపూర్తిగా ఉన్న కాల్వ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కోత అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్‌లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు.

**అనుమతి రాగానే సీతారామ సాగర్ పనులు**

సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఉత్తమ్‌కుమారరెడ్డి ఆదేశించారు. సంబంధిత అనుమతి లేదా న్యాయపరమైన ఆమోదం లభించిన వెంటనే పనులను పునఃప్రారంభించేందుకు వీలుగా చేపట్టాల్సిన ప్యాకేజీలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రణాళికలు, అంచనాలు, టెండర్ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అనుమతులు వచ్చిన తర్వాత మళ్లీ సన్నాహాల పేరుతో సమయం వృథా కాకూడదని స్పష్టం చేశారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల, డిండి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల విషయంలోనూ ఇదే స్థాయి అత్యవసరతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారుల బృందం ఉండాలని, ఆ బృందం పత్రాల తయారీ, కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం, దరఖాస్తుల పురోగతి, పెండింగ్ న్యాయవ్యవహారాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

**ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు కేసులకు సమన్వయ వ్యూహం**

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు కేసుల విషయంలో రాష్ట్ర న్యాయ సలహాదారులు, అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతీ పర్యావరణ కేసును విడివిడిగా సమీక్షించి నిబంధనల అమలు నివేదికలు, సాంకేతిక రికార్డులు, పర్యావరణ అధ్యయనాలు, కౌంటర్ అఫిడవిట్లను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం రాష్ట్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న న్యాయవాది శ్రవణ్‌కుమార్ ఈ సందర్భంగా వివిధ కేసుల ప్రస్తుత స్థితి, సుప్రీంకోర్టు తాజా తీర్పు వల్ల ఏర్పడనున్న న్యాయపరమైన పరిణామాలను వివరించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలు, అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టులవారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఉత్తమ్ న్యాయ బృందం, శాఖాధికారులను ఆదేశించారు.

**పోలవరం బ్యాక్‌వాటర్‌పై ముందస్తు అప్రమత్తత**

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ కారణంగా రాష్ట్రంలోని ప్రాంతాలపై పడే ప్రభావాన్ని కూడా విస్తృతంగా సమీక్షించారు. భూములు, గ్రామాలు, నివాస ప్రాంతాలు, ప్రజా మౌలిక వసతులు, ఇతర ఆస్తులు ఎంతవరకు ముంపునకు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందో నిర్ధారించేందుకు శాస్త్రీయ అధ్యయనం చేపట్టాలని ఉత్తమ్ ఆదేశించారు. రాష్ట్ర వాదన కేవలం అంచనాలపై కాక విశ్వసనీయమైన క్షేత్రస్థాయి సమాచారం, సాంకేతిక అధ్యయనాలు, సమగ్ర ఆర్థిక అంచనాలపై ఆధారపడి ఉండాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సంబంధిత ఇతర సంస్థల వద్ద రాష్ట్ర ప్రయోజనాలను దృఢంగా వినిపించాలని సూచించారు. పోలవరం పూర్తయి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలోపే ఉమ్మడి ఖమ్మం జిల్లాపై బ్యాక్‌వాటర్ ప్రభావం ఎంతవరకు ఉంటుందో ప్రభుత్వం స్పష్టంగా అంచనా వేసి, సంబంధిత సంస్థల ముందు ఉంచాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఆదేశించారు. పోలవరం ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావంతో నష్టపోయే భూములు, మౌలిక వసతులు, ఇతర ఆస్తులకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత కేంద్ర సంస్థలదేనని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయ సమావేశాలు నిర్వహించి, పెండింగ్ అంచనాలను త్వరగా పూర్తి చేసి రాష్ట్రానికి సంబంధించిన పరిహార దావాలను అధికారికంగా సమర్థ సంస్థల ముందు ఉంచాలని ఉత్తమ్‌కుమార్ ఆదేశించారు. సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్, ఇంజినీర్ఇన్‌చీఫ్(జనరల్) ఓ.వీ. రమేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ఇంజినీర్ఇన్‌చీఫ్(అడ్మిన్) పి.శ్రీనివాస్, ఇంజినీర్ఇన్‌చీఫ్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) ఆర్.మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 'సీతమ్మసాగర్'ను త్వరితగతిన పూర్తిచేయాలి : మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లాలో గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన పాల్గొన్నారు. 'సీతమ్మసాగర' ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందన్నారు. నిర్దేశిత గడువు లోపు ప్రాజెక్టును పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు అంకితం చేయాలనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డిపై ప్రభుత్వ ఒత్తిడి నిజమే: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 3, :**

దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వ ఒత్తిడికి గురయ్యారన్న విషయం వాస్తవమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వంలోని పలు అక్రమాలను ఆధారాలతో బయటపెట్టిన తర్వాత వేధింపులు ఎదుర్కొన్నారని అన్నారు. తనపై అక్రమ కేసులు పెడుతున్నారని సుదర్శన్‌రెడ్డి తన వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేయగా, న్యాయపరంగా పోరాడాలని సూచించినట్లు తెలిపారు. సుదర్శన్‌రెడ్డి సివిల్ సప్లైస్ శాఖ, విద్యాశాఖలో జరిగిన అవినీతి వ్యవహారాలకు సంబంధించిన ఆధారాలను సేకరించి అమలు సంస్థలకు అందజేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అనంతరం సుప్రీంకోర్టును ఆశ్రయించారని, ఆయన మరణించిన మరుసటి రోజే కేసుకు సంబంధించి న్యాయపరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను వేధించడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ విమర్శించారు. విద్యా హక్కు చట్టం అమలుపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చట్ట స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వేలాది ఐటీ ఉద్యోగాలు తగ్గాయని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను కూడా కేటీఆర్ తప్పుబట్టారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గాయత్రి, నందిమేడారం పంప్‌హౌస్‌ల ద్వారానే నీటి ఎత్తిపోతలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులకు సరైన అవగాహన లేదన్నారు. మెట్రో ప్రాజెక్టు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కూడా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రతి పథకం వెనుక అవినీతి ఉందని విమర్శిస్తూ, బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను అణచివేయాలనే ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
## కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 3 ):**

తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగులకు పలు హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసినప్పటికీ రెండేళ్లు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో ఉద్యోగాల భర్తీ జరగలేదన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత తీవ్ర నిరాశకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిందని కేటీఆర్ ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పదివేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తున్న నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదన్నారు.

ఇంజినీరింగ్ పట్టభద్రులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కూడా కేటీఆర్ తప్పుబట్టారు. యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన 24 హామీల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని ఆరోపించారు. తెలంగాణ యువత ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ నాయకత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి విద్యార్హతలపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని ఎప్పుడు నెరవేర్చుతుందో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం

- **ఆర్. కృష్ణయ్య**
- **పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి**
- **ఏపీ తరహా విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని**

**హైదరాబాద్, ఆగస్టు 3:**

ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆలస్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం చేపట్టిన హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనను ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన రాజ్యసభ సభ్యుడిగా పేర్కొంటూ అక్కడి సమస్యలపైనే మాట్లాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని ఆర్. కృష్ణయ్య అన్నారు. ప్రజల సమస్యలపై స్పందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యా వ్యయాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తోందని, తెలంగాణలో మాత్రం అందుతున్న ఆర్థిక సాయం వాస్తవ ఖర్చులకు సరిపోవడం లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తెలంగాణలో కూడా పూర్తి విద్యా వ్యయాన్ని ప్రభుత్వం భరించే విధానాన్ని అమలు చేయాలని ఆర్. కృష్ణయ్య కోరారు. పెండింగ్ చెల్లింపులతో పాటు సమగ్ర సహాయ విధానంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## నేటి నుంచి హైదరాబాద్‌లో 'బ్రిక్స్' ఏసీడబ్ల్యూజీ సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 3 :**

బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం(ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశానికీ, ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశానికీ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సిబ్బంది, శిక్షణ విభాగం(డీవోపీటీ) ఆతిథ్యమివ్వనుంది. బ్రిక్స్2026కు భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఈనెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో ఈ సమావేశాలు జరుగుతాయి. బ్రిక్స్ ఇతివృత్తమైన 'స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం స్ఫూర్తిగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సిబ్బంది, శిక్షణ విభాగం కార్యదర్శి రచనా షా ప్రారంభిస్తారు. బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులతోపాటు సీనియర్ విధాన రూపకర్తలు, నిపుణులు, ప్రాక్టీషనర్లు, అవినీతి నిరోధక, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. జూన్ 2,3 తేదీల్లో వర్చువల్‌గా జరిగిన బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం మొదటి సమావేశం ఫలితాల ఆధారంగా హైదరాబాద్ సమావేశం జరుగుతోంది. ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతిని ఎదుర్కోవడం, పాలనలో పారదర్శకతనూ, జవాబుదారీతనాన్నీ పెంపొందించడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంపై బ్రిక్స్ సభ్యదేశాలు చర్చిస్తాయి. దిగువ పేర్కొన్న అంశాల ద్వారా ఆచరణాత్మక సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తాయి. అవినీతి కేసుల్లో పరారీలో ఉన్న నేరస్తుల ఆచూకీని గుర్తించేందుకు, అప్పగింత ప్రక్రియలకు మద్దతు ఇవ్వడానికి అనధికారిక సహకారాన్ని బలోపేతం చేయడం.. ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ ద్వారా సమాచారాన్ని పంచుకోవడం.. కార్యాచరణ సహకారాన్ని విస్తరించడం.. ఫిన్‌టెక్, డిజిటల్ ఆస్తులు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక సాధనాల నుంచి ఉత్పన్నమయ్యే అవినీతి సంబంధిత ప్రమాదాలను నివారించడంలో, ఎదుర్కోవడంలో అనుభవాలనూ, ఉత్తమ పద్ధతులనూ పంచుకోవడం. ఆవిష్కరణ, సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన అనే అంశంపై ఈనెల 5న ప్రత్యేక అనుబంధ కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. డిజిటల్ ప్రభుత్వ కొనుగోళ్ల వ్యవస్థ, పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, పరిపాలనలో నిజాయతీని బలోపేతం చేయడానికి ఆవిష్కరణాత్మక విధానాలతో సాంకేతిక ఆధారిత పరిపాలనపై తమ అనుభవాలను పంచుకోవడానికి బ్రిక్స్ సభ్యులకు వేదికగా ఈ అనుబంధ కార్యక్రమం నిలుస్తుంది. చర్చలు, అనుభవాలను పంచుకోవడం, సహకార కార్యక్రమాల ద్వారా బ్రిక్స్ దేశాల మధ్య ఆచరణాత్మక సహకారాన్ని ప్రోత్సహించాలనే భారత్ చిత్తశుద్ధిని హైదరాబాద్ సమావేశం తెలియజేస్తోంది.

## ఇందిరాపార్క్ వద్ద నిరుద్యోగుల మెరుపు ధర్నా

- **19వేల పోలీస్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి**

**హైదరాబాద్,ఆగస్టు 3 :**

రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ పక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరుద్యోగ యువత ఇందిరా పార్క్ చౌరస్తాలో సోమవారం మెరుపు ధర్నాకు దిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 7,437 పోలీస్ పోస్టుల నోటిఫికేషన్ సరిపోదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 19 వేల పోలీస్ పోస్టుల భర్తీకి మరో సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదలలో జాప్యం కారణంగా వేలాదిమంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగాలకు అర్హత కోల్పోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలంటే వయోపరిమితిని పెంచాల్సిందేనని ప్రభుత్వాన్ని కోరారు. పోలీస్ నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే దరఖాస్తు రుసుము కూడా నిరుద్యోగులపై అదనపు భారం అవుతోందని, దానిని వెంటనే తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన నిరుద్యోగులు తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత



ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీస్ ఉద్యోగాల భర్తీలో పారదర్శకతతోపాటు నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు మధుసూదన్ గౌడ్, శ్రీకాంత్, వీరేష్, కరుణాకర్, శ్రీకాంత్ రాథోడ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి పేరుతో రాజకీయం తగదు: మంత్రి పొంగులేటి

- **పదేళ్ల పాలనలో సముచిత గుర్తింపు ఎందుకు ఇవ్వలేదు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవప్రదంగా వ్యవహరించింది**
- **ఉద్యమకారులను ఓట్లకే పరిమితం చేసిన బీఆర్ఎస్**
- **మరణాలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదు**

**హైదరాబాద్, ఆగస్టు 3:**

దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు గుప్పించారు. సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించిన ఆయన, సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్న సమయంలో గుర్తింపు ఇవ్వని బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు ఆయన పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదని, ఎమ్మెల్యేగా ఓటమి చెందిన తర్వాత రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి అవకాశాలు కూడా కల్పించలేదని పొంగులేటి ప్రశ్నించారు. ఇతరులకు కీలక పదవులు ఇచ్చిన పార్టీ నాయకత్వం ఆయన విషయంలో ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శించిందని నిలదీశారు.

తమ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యానికి గురైన సమయంలో వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిందని, మరణానంతరం అధికారిక పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి గౌరవం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యమానికి చేసిన సేవలను గౌరవించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.

ఉద్యమకారులను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఉపయోగించుకుని, అధికార ప్రయోజనాలను కొద్దిమందికే పరిమితం చేయడం బీఆర్ఎస్ విధానమని పొంగులేటి ఆరోపించారు. మరణాలను కూడా రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించడం ప్రజలు గమనిస్తున్నారని, అలాంటి రాజకీయాలకు తెలంగాణ ప్రజలు తగిన సమయంలో సమాధానం ఇస్తారని అన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### అంగన్వాడీ టీచర్ మాధవి



**ములుగు, ఆగస్టు 3, డీ డీ 9. వార్త :**

తల్లిపాలు పుట్టిన బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని రాజేశ్వరరావు పల్లి అంగన్వాడీ టీచర్ కొండ మాధవి అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాజేశ్వరరావు పల్లె అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు జరిపినాము. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు పండుగ లాగా జరుపుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా బిడ్డ పుట్టగానే గంటలోపు ముర్రుపాలు పట్టాలె తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా గర్భిణీ అయిన రోజు నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజుల కాలం అతి ముఖ్యమైనది. కేవలం తల్లిపాలు 6 నెలల వరకు ఇవ్వాలే తెలియజేశాము తల్లిపాల వారోత్సవాలకు వచ్చిన గర్భిణీలకు బాలింతలకు ద్వాక్రా లీడర్స్ అత్తలకు తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యతను తెలియజేసినారు.

## కన్నాయిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**జనగామ ఆగస్టు 3(డిడి 9 వార్త )బ్యూరో**

రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామంలో V-B-G- RAM -G పథకం కింద మంజూరైన అభివృద్ధి పనులకు సర్పంచ్ లోనే అంజమ్మ భూమిపూజ చేసి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సహకారంతో, ఎంపీడీవో చొరవతో ఈ పనులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు లోనే శ్రవణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్కాపురం లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి కన్నా హరీశ్ కుమార్, ఉపసర్పంచ్ భాషాపాక శ్రీవాణికుమార్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉషోదయ స్కూల్లో జనసేన ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు.



**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 4:**

రామగుండం నియోజకవర్గం గోదావరిఖని రమేష్ నగర్‌లోని ఉషోదయ హై స్కూల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో, ఫ్రెండ్స్ ఫౌండేషన్ మరియు డాక్టర్ భవ్య ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గ నాయకులు మంథని శ్రావణ్, మార్క ఆశ్రిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు రావుల మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ భవ్య హాస్పిటల్ వైద్య బృందం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించింది. అనంతరం డాక్టర్ భవ్య కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రావుల మధు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు పోషకాహారం తీసుకుంటూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఉషోదయ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి శిబిరం నిర్వహించిన జనసేన పార్టీ నాయకులకి, డాక్టర్ భవ్య హాస్పిటల్ యాజమాన్యం మరియు ఫ్రెండ్స్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కానుగంటి మంగ, నాయకులు దాసరి శశాంక్, మనోజ్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు రౌతు గణేష్, మీస వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించిన ఐసీడీఎస్

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**




రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అల్లూరు సెక్టార్, ఇంద్రానగర్–2, కోడ్ నంబర్–125 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ మమత ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యత, బాలల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యతతో పాటు చిన్నారుల పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

# ఎవరి దయా దాక్షిణ్యాల పై ఆధారపడి డిప్ సైడ్ బ్లాక్ రాలేదు..

- **సింగరేణి సంస్థ సాధించిన ఘన విజయం మాత్రమే.**
- **డిప్ సైడ్ బ్లాక్ దక్కడానికి విశేష కృషి చేసిన డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు.**
- **ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.**





**మణుగూరు.ఆగస్టు 3 (డి డి 9వార్త)**

మణుగూరు సింగరేణి ఏరియా తన భవితవ్య చరిత్రను తానే తిరగ రాసుకొని విజయ దుందుభి మోగించిందని, సోమవారం నాడు ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 డీప్ సైడ్ కోల్ బ్లాక్ కోల్ మైన్స్ అలకేషన్ లో జెన్కో సంస్థతో పోటీపడి సింగరేణి సంస్థ దక్కించుకోవడం హర్షించదగ్గ విషయం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం అని నిజాం పాలన, బ్రిటిష్ పాలన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో అనేక సవాళ్లు, ఒడిదొడుకులు, పోరాటాలు కష్టాలు ఎదుర్కొన్న సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక చొరవ, దిశ నిర్దేశం లో సింగరేణి సంస్థ అన్ని రకాలుగా అత్యద్భుతమైన వృద్ధిని సాధించి దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో కూడా గొప్ప పేరును సంపాదించుకుందని ఆయన తెలిపారు. సింగరేణి చరిత్రలో ఎన్నడు సాధించని ఉత్పత్తి, అమ్మకాలు, లాభాలు బోనస్ లు, కార్మిక సంక్షేమం కేసీఆర్ పాలనలోనే సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. సిరులు పండించే సింగరేణి సంస్థను అదానీ, అంబానీ లాంటి బడా బాబులకు కట్టబెట్టేందుకు కేంద్రంలో ఉన్న బి జె పి ప్రభుత్వం యం యం డి ఆర్ చట్టాన్ని తీసుకు వచ్చిన ప్పటికీ దానిని అడ్డుకునేందుకు కేసీఆర్ పాలనలో అనేక కార్మిక పోరాటాలు, సమ్మెలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి సింగరేణి గనులను వేలానికి పెట్టిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ పాలన తెలంగాణలో ఉన్నన్ని రోజులు టెండర్ దక్కించుకున్న ఏ ఒక్క ప్రైవేట్ సంస్థ కూడా తట్టెడు మట్టి తీయడానికి ముందుకు రాలేదని ఆయన తెలియచేశారు. దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన కోల్పోవడం తో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలసి 2024 వ సంవత్సరం ఆగస్టు మాసంలో హైదరాబాద్ వేదికగా 10 వ రౌండ్ కమర్షియల్ కోల్ మైన్స్ ఆక్షన్ నిర్వహించి సింగరేణి గనులను వేలానికి పెడుతుంటే ఉలుకు పలుకు లేకుండా ఆక్షన్ కు మద్దతు ఇచ్చి సింగరేణి సంస్థ కు ఉరితాడు వేయాలని కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను సింగరేణి సంస్థకే నామినేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అసెంబ్లీ లో తీర్మానం చేసి సింగరేణి సంస్థ పై తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్న నాయకుడు కేసీఆర్ అని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను ఎలాంటి వేలం లేకుండా సింగరేణి కి కేటాయింపు చేయాలని సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోవడం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారం సింగరేణి సంస్థకు నేరుగా లేకపోవడం వల్ల సింగరేణి సంస్థ బిడ్డింగ్ లో పాల్గొని వేలంలో ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 డీప్ సైడ్ బ్లాక్ దక్కించుకుందని ఆయన తెలియచేశారు. జెన్కో సంస్థ తో సింగరేణి సంస్థ పోటీలో బొగ్గు బ్లాక్ ను దక్కించుకుంటే ప్రస్తుత పాలకులు, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు వారి పనితీరును గొప్పగా చెప్పుకుంటూ డంకాలు మోగించుకుంటున్నారని, ఏ ఒక్కరి దయ దాక్షిణ్యాల మీద ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 డీప్ సైడ్ రాలేదని, సింగరేణి సంస్థ కు ఉన్న అపారమైన అనుభవం, అధికారుల పనితీరు, సింగరేణి కార్మికుల సహకారం మేరకు మాత్రమే ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 డీప్ సైడ్ బ్లాక్ రావడం జరిగిందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థ కు డిప్ సైడ్ బ్లాక్ రావడంతో మణుగూరు ఏరియా మనుగడ మరింత పురోగమిస్తుందని కార్మిక సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలియచేశారు. డిప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం లో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ల పాత్ర మరువలేనిదని, వారికి సింగరేణి లో ఉన్న అపారమైనటువంటి అనుభవాన్ని రంగరించి మణుగూరు మనుగడకు ప్రాణం పోశారని వారికి మణుగూరు ఏరియా టిబిజికెయస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చినా మాటకు కట్టుబడి, ప్రజల సంక్షేమానికి బాటలు వేస్తూ...







- **అభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే మార్గంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...**

**అశ్వరావుపేట:ఆగస్టు03(డిడి 9వార్త)**

దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ ★జారె ఆదినారాయణ ★ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మందలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రూ. 57 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ఆదినారాయణ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత మహిళలకు రవాణా భారం తగ్గించేందుకు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారి హక్కులు మరియు శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ భరోసా ఇచ్చారు. అనంతరం దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జారే సందర్శించి పరిపాలనా పరమైన అంశాలపై ట్రైనీ కలెక్టరు(తహశీల్దార్) గారితో వివరంగా చర్చించారు. రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు,ఆత్మ కమిటీ చైర్మన్ గారు,తహశీల్దార్ గారు,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,డిపోమేనేజర్ గారు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన GPDP గ్రామసభ ..

- **గ్రామపంచాయతీని ప్రణాళిక బద్ధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం.... సర్పంచ్ మరియు ఉప సర్పంచ్**
- **జలసిరి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను అభివృద్ధి చేయాలి..**




**మణుగూరు. ఆగస్టు 3 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నాడు సమితి సింగారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (GPDP) గ్రామ సభను పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది.ఈ గ్రామ సభలో పంచాయతీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, మరియు రాబోయే ఆర్థిక సంవత్సరంలో చేసుకోవాల్సిన అభివృద్ధిపై ప్రణాళికలను తయారు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు మాట్లాడుతు, సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారధ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని,ముఖ్యంగా సమితిసింగారం గ్రామపంచాయతీ ప్రజలకు వారాంతపు సంత ను ఎమ్మెల్యే పాయం చొరవతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దీంతో ప్రజలకు దూరాభారం,సమయాభావం తగ్గి నాణ్యమైన వస్తువులు, తాజా కూరగాయలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.త్వరలో మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమితి సింగారం గ్రామపంచాయతీని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న "జలసిరి" కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని ప్రజలందరు భాగస్వాములై భూగర్భ జలాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్,వార్డు సభ్యులు.. బోడ బీరమ్మ,కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, ఎదలపల్లి శారద, ఎస్కే కరిష్మా,ఎస్కే రహీం పాషా, వాంకుడోత్ నాగేంద్ర, మరియు వివిధ శాఖల అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, కొమరం రామ్మూర్తి, కోడెం సాంబశివరావు, ఎండి యాకూబ్ అలీ అంగన్వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అడ్డుపెట్టుకుని చెత్త రాజకీయాలు మానుకోండి..

- రేగా ను లక్ష్యంగా చేసుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు.
- రేగా కాంతారావును ఎదుర్కోలేకనే అసత్య ప్రకటనలు చేస్తున్నారు..
- రేగా పై అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.




**మణుగూరు. ఆగస్టు 3 (డి డి 9వార్త)**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎదుగుదలను చూసి ఓర్వలేక..ఎదుర్కోలేక ఆయనపై అక్రమ కేసులు బనాయించడం పట్ల మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పక్కన బెట్టి ప్రజా నాయకునిగా పేరున్న రేగా కాంతారావును విమర్శించే పనిలోనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్లదీస్తున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులను ఏ విధంగా ఏ కేసులో ఇరికిద్దామా అనే కుటిల రాజకీయాలకు పాల్పడే కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసేవరకు వదిలే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.రోజు రోజుకీ ప్రజా మద్దతు పెరుగుతున్న నాయకుడు రేగా కాంతారావుపై అసత్య ప్రచారాలు,అక్రమ కేసుల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలోనే బహిర్గతమౌతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు,ఎడ్ల శ్రీనివాస్,అడపా అప్పారావు, ముద్దంగుల కృష్ణ,ఆవుల నరసయ్య,శ్రీను,మౌలానా,తడికమల్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టును పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తు...
- అశ్వారావుపేట మండలంలో తాటి వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన.. పెద్దవాగు ప్రాజెక్టు వద్ద కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు
- రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పెద్దవాగు పూర్తి చేయకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు

**అశ్వారావుపేట:ఆగస్టు 03(డిడి9 వార్త)**

అశ్వారావుపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆత్మీయ పలకరింపులు, పరామర్శలు నిర్వహించిన ఆయన, గుమ్మడివల్లిలోని పెద్దవాగు ప్రాజెక్టును BRS నాయకులతో అయన సందర్శించారు. ప్రాజెక్టు ప్రస్తుత స్థితిని పరిశీలించిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...**

మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ఈ ప్రాంత గిరిజనులు, దళిత వర్గాలు, చిన్న మరియు సన్నకారు రైతుల సాగునీటి అవసరాల కోసం పెద్దవాగు ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. కానీ ప్రాజెక్టు గండిపడి తెగిపోయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు, స్థానిక శాసన సభ్యులు ఉండి కూడా ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం చాలా దురదృష్టకరమని




ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడున్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసి, కేవలం తూతూ మంత్రంగా చిన్న కట్ట నడ్డు పెట్టారని.. దానివల్ల రైతులకు ఒక్క సెంట్ భూమికి కూడా నీళ్లు అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఈ ప్రాజెక్టుపైనే అశ్వారావుపేటతో పాటు దిగువన ఉన్న ఆంధ్ర ప్రాంతమైన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల రైతులు కూడా ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనీస ప్రేమ చూపడం లేదని దుయ్యబట్టారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పెద్దవాగు ప్రాజెక్టు పనులను పూర్తి చేయకపోతే, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ (BRS) పార్టీ తరఫున రైతుల కోసం పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కీలక నాయకులు కాసాని నాగ శేషా పద్మ – కాసాని చంద్రమోహన్, డా భూక్యా ప్రసాద్ రావు, మాజీ జడ్పీటీసీ అంకిత మల్లికార్జున రావు, మాజీ సర్పంచ్ పొట్టా రాజులు, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, తగరం జగనద్దాం, చిన్నబ్బాయి, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి






- పంట ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేయాలి
- CPIML న్యూడెమోక్రసీ నాయకులు ముసలి సతీష్
- ప్రజావాణిలో ఏపీఓ డేవిడ్రాజుకు వినతి పత్రం
- ఆగస్టు 3 DD9 వార్త దుమ్ముగూడెం

గత 20 సంవత్సరాలుగా దుమ్ముగూడెం మండలం గడ్డోరుగట్టు గిరిజన ఆదివాసీలు పోడుకోట్టుకొని సాగు చేసుకుంటున్న భూములపై ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇవి మా భూములు అంటూ ఘర్షణ వాతావరణ సృష్టిస్తూ వేసిన పంటలను ధ్వంసం చేసి సాగులో ఉన్న ఆదివాసులపై ప్లాంటేషన్ ధ్వంసం చేశారని అక్రమ కేసులు పెట్టారు 2024 నుండి గిరిజనులకు కబురు లేకుండా ఇప్పుడు పిఓ ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నప్పుడు కేసులు నమోదు చేసి ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తక్షణమే ఆ కేసులు ఎత్తివేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రజావాణిలో ఏపీఓ డేవిడ్ రాజుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ 2024 నుండి ప్లాంటేషన్ ధ్వంసం చేశారని చెప్పకుండా ఇప్పుడు అకస్మాత్తుగా ఐటీడీఏ, ఏపీ ఓ సర్వే చేస్తుంటే ఫైనల్ రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్న ఆదివాసులకి పోలీసులు 2024లో కేసులు ఉన్నాయని గ్రామం అంత రావాలని ఆధార్ కార్డులు ఇవ్వాలని సంతకాలు పెట్టాలి లేకపోతే రిమాండ్ కు పంపుతాం అని ఆదివాసీలను బెదిరిస్తున్నారని ఇలా చేయడం సరైనది కాదని అన్నారు. 2024లో పంట ధ్వంసం చేసినప్పటి నుండి ఈరోజు వరకు నాలుగు దఫాలుగా మేము కంప్లైంట్ చేస్తే ఆదివాసీలమైన మా కంప్లైంట్ ను పట్టించుకోని పోలీసు వారు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 2024 లో కేసు నమోదు అయిందని భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు.మేము పెట్టిన కంప్లైంట్లు ఎందుకు తీసుకోవడం లేదు వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు ఆదివాసి ప్రాంతంలో బ్రతుకుతున్న మాకు హక్కులు మాక వారిక అనేది తేలాలని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఆదివాసుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అదే సందర్భంలో పంట ధ్వంసం చేసి ఆదివాసుల మీద చేయి చేసుకున్న ఫారెస్ట్ ఆ అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దుమ్ముగూడెం మండల నాయకులు కుంజ జోగారావు, మట్ట నరసింహారావు మాజీ MPP గొంది మూయన్న, కొండ స్వామి, మీడియం ముత్తమ్మ, మడకం చుక్కమ్మ, మీడియం కనకమ్మ తదితరులు పాల్గొన్నారు

# సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

- 44 మంది స్కూల్ క్యాబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారం
- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించిన ఎన్‌టీపీసీ అధికారులు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**




ఎన్‌టీపీసీ జ్యోతినగర్‌లోని సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ హెచ్‌ఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కె. చౌదరి ముఖ్య అతిథిగా హాజరుకాగా, హెచ్‌ఆర్ డిప్యూటీ మేనేజర్ కేవీఎంకే శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 44 మంది సభ్యులతో కూడిన స్కూల్ క్యాబినెట్ ప్రమాణ స్వీకారం చేసి, 2026–27 విద్యా సంవత్సరానికి విద్యార్థి నాయకత్వ బాధ్యతలను స్వీకరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రవీణ్ కె. చౌదరి మాట్లాడుతూ... విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నూతనంగా ఎన్నికైన క్యాబినెట్ సభ్యులను అభినందిస్తూ, ఆదర్శవంతమైన నాయకత్వంతో తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని నూతన స్కూల్ క్యాబినెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రామగిరి ఖిల్లాను పరిశ్రమలు– పర్యాటకానికి చిరునామాగా తీర్చిదిద్దుతాం

### స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**

చారిత్రక ప్రాధాన్యం కలిగిన రామగిరి ఖిల్లా ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగానే కాకుండా ప్రముఖ పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే పెట్టుబడులు, అభివృద్ధి కార్యక్రమాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని రామగిరి ఖిల్లా శివారులో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక పార్కు స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సుమారు 250 ఎకరాల భూమి భూసేకరణ పూర్తయిందని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు తదితర మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రామగిరి ఖిల్లా చారిత్రక వారసత్వాన్ని పర్యాటక రంగంతో అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని మంత్రి అన్నారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేసి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులు, మౌలిక సదుపాయాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితుల అభివృద్ధికే ఖర్చు చేయాలి

### దళిత సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం కొనసాగిస్తాం: డీహెచ్ పీఎస్




**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి రాజరత్నయ్య, జిల్లా కార్యదర్శి పెరుక లక్ష్మణ్ మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు ప్రతి పౌరుడికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయడంతో పాటు ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలోనూ దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మతం పేరుతో ఎస్సీలపై వివక్ష చూపడం, ఎస్సీ హోదాపై బెదిరింపులకు పాల్పడడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళితుల సమగ్ర అభివృద్ధికే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరపు తిరుమల, శనిగరపు చంద్రశేఖర్, ముత్యాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ–2 జీఎం లక్ష్మీపతి గౌడ్ కు ఘన సన్మానం

### ఆలయ ఫౌండేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అభినందనలు



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**

నూతనంగా ఆర్జీ–2 జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీపతి గౌడ్‌ను ఆలయ ఫౌండేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో లక్ష్మీపతి గౌడ్‌కు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఓబీసీ పోరుబాట పుస్తకాన్ని లక్ష్మీపతి గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, పెద్దపల్లి జిల్లా కో–కన్వీనర్ ఆకునూరి బాలంకూస్, సభ్యులు మూగల మహేష్, పాణిగంటి రాజలింగు, గడమల్ల రాకేష్, బొచ్చు శంకర్, ఎస్‌ఎస్‌పీసీ విభాగానికి చెందిన అరుకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి దక్కిన పీకే–2 బ్లాక్




## కార్మిక పోరాటం ఫలించింది...ఏఐటీయూసీ

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 03 (డీడీ9 వార్త):**

మణుగూరు పీకే ఓసి–2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకోవడం కార్మికుల ఐక్య ఉద్యమాలకు లభించిన చారిత్రాత్మక విజయమని ఏఐటీయూసీ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. "పోరాటాలు ఎప్పటికీ వృథా కావు" అనే నినాదాన్ని ఈ విజయం మరోసారి సార్థకం చేసిందని వారు తెలిపారు. జెన్‌కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించి సింగరేణి మాత్రమే వేలంపాటలో పాల్గొనేలా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గేట్ మీటింగ్‌లు, కార్మిక చైతన్య కార్యక్రమాలే ఈ విజయానికి పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. అలాగే సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశాల ద్వారా కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిన ఫలితంగానే ఈ నిర్ణయం వెలువడిందన్నారు. మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికి దక్కడంతో వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రత, సంస్థ భవిష్యత్తు, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షించబడ్డాయని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక బొగ్గు బ్లాక్ సాధన మాత్రమే కాకుండా, కార్మికుల ఐక్యత, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల మద్దతుతో సాధించిన చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఇదే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## గిగ్ వర్కర్ల సమ్మెకు బీఆర్టీయూ మద్దతు

**జనగామ ఆగస్టు 3(డిడి 9 వార్త )బ్యూరో**




తెలంగాణ యాప్ బేస్డ్ డ్రైవర్స్ ఫోరమ్ (టీఏడీఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 8 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) మద్దతు ప్రకటించింది. తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. యాప్ ఆధారిత సేవలకు కనీస ఛార్జీలు నిర్ణయించడం, గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం, అగ్రిగేటర్ మార్గదర్శకాల ప్రకారం ఛార్జీలను నోటిఫై చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిగ్ వర్కర్ల పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సమావేశంలో బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్, బి.ఆర్.టి.యు గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోనిం నాగేష్ కుమార్, టి.ఎ.డి.ఎఫ్ నాయకులు పంజా రాజు యాదవ్, ప్రసాద్,సోమేశ్, పాము సతీష్, రఫియుద్దీన్, వీరయ్య, మజార్, బట్టు సాయి కుమార్, గాజుల పాటి నరేష్, పొన్నం రాజు గౌడ్, శ్రీకాంత్, చిలక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దక్కించుకోవడం మణుగూరు భవిష్యత్తుకు చారిత్రక అవసరం..

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.ఆగస్టు 3 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ఏరియాలోని అత్యంత కీలకమైన ఓసీ–2 డీప్ సైడ్ బ్లాక్ వేలంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకోవడం పట్ల పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని తాము గతంలో అసెంబ్లీ లో ప్రస్తావించడం మరియు పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ,జిల్లా మంత్రులు మరియు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు. దీనికోసం నిరంతరం చేసిన కృషి నేడు ఫలించిందని అన్నారు.ఈ విజయానికి కారకులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులుకు ఎమ్మెల్యే హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఓసీ–2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం మణుగూరు ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది అని అంతేకాకుండా బొగ్గు ఉత్పత్తి మరింత పెరగడంతో పాటు సింగరేణి సంస్థకు దీర్ఘకాలిక భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే వేలాది మంది కార్మికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కొనసాగడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.ఈ ప్రాజెక్టు వల్ల మణుగూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని వ్యాపారాలు,

వాణిజ్య, రవాణా, మరియు చిన్నచిన్న వ్యాపారాలు, మరింత అభివృద్ధి చెందుతాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా. తన కృషి కి ఫలితంగా దక్కిన ఈ అరుదైన విజయానికి కారకులైన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇదే స్ఫూర్తితో మణుగూరు ప్రాంత అభివృద్ధికి అవసరమైన మరిన్ని పరిశ్రమలు, ఉద్యోగావకాశాలు తీసుకురావడానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "ఓసీ–2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం కేవలం ఒక సంస్థ విజయంగా కాకుండా., మణుగూరు మండల భవిష్యత్తుకు బలమైన భరోసా" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# బొల్లోజు అయోధ్య గారి స్మారక స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

- ప్రథమ వర్ధంతి కార్యక్రమాలు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి.

**మణుగూరు. ఆగస్టు 3 (డి డి 9వార్త)**




సిపిఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కీర్తిశేషులు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య గారి స్మారక స్తూప ఆవిష్కరణ ఈనెల 6వ తేదీ గురువారం నాడు మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో సుమారు 22 అడుగుల స్తూపం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాకాల పాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి), సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున తరలి రానున్నారని, కావున ఈ యొక్క స్థూపావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ మణుగూరు మండల, పట్టణ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల బాధ్యులు, నాయకులు,పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు అయోధ్య గారి కోసం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ,పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి సోమవారం నాడు మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీ బయ్యారం నుండి ప్రజా చైతన్య యాత్ర మొదలై ఉదయం 11 గంటలకు రామంజవరం గ్రామంలో సభ నిర్వహించనున్నామని భోజనానంతరం సాయంత్రం నాలుగు గంటలకు రామంజవారం గ్రామం నుండి బైక్ ద్వారా మణుగూరు అంబేద్కర్ సెంటర్ వరకు ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతుందని అక్కడ సాయంత్రం ఐదు గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహణ ఉంటుందని అక్కడి నుండి నేరుగా ఆశ్వాపురం వెళుతుందని వారు తెలియజేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, ఎస్కె సర్వర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథ0, ఆదర్ల రాములు, కొత్తపల్లి సీతారాములు,కన్నె బోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ వారసత్వానికి కేంద్రం పెద్దపీట వేయాలి: ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ ఆగస్టు 3(డిడి 9వార్త)బ్యూరో**



కాకతీయ వారసత్వ పరిరక్షణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కోరారు. వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, కాకతీయ కళా వైభవం, చేనేత–హస్త కళలు, సాంస్కృతిక ఉత్సవాలు, పర్యాటక అభివృద్ధికి గత మూడేళ్లలో చేపట్టిన చర్యలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, తెలంగాణలో ఏఎస్ఐ పరిధిలో తొమ్మిది రక్షిత కట్టడాలు ఉన్నాయని, అవసరాలు, నిధుల లభ్యత మేరకు పరిరక్షణ, నిర్వహణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాకతీయ వారసత్వ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి వద్ద ప్రపంచస్థాయి పర్యాటక సదుపాయాలు కల్పించాలని ఎంపీ డా. కడియం కావ్య కేంద్రాన్ని కోరారు.

# భద్రాచలం వద్ద సాధారణ స్థితికి చేరిన గోదావరి




**భద్రాచలం, ఆగస్టు 3 డిడి9 వార్త**

భద్రాచలం వద్ద గోదావరి సాధారణ స్థితికి చేరుకుంది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు 40.20 అడుగులున్న గోదావరి సోమవారం ఉదయం 5 గంటలకు 38.90, 8 గంటలకు 38.20, 11 గంటలకు 37.70 అడుగులకు చేరింది. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు 36.90, సాయంత్రం 5 గంటలకు 36.10 అడుగులకు చేరింది. మంగళవారం నాటికి మరింతగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల నిలిచిపోవడంతో గోదావరి క్రమేపి తగ్గుతోంది. అలాగే వరద బాధిత శిబిరాల్లో ఉన్న వారిని సైతం సోమవారం ఇళ్లకు పంపారు. అదేవిధంగా భద్రాచలం–వెంకటాపురం మార్గంలో, భద్రాచలం కూనవరం మార్గాల్లో రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. పర్ణశాల రామాలయాన్ని సందర్శించేందుకు సైతం భక్తులు వెళ్లే మార్గంలో వరద నీరు తొలగడంతో బస్సులు తిరుగుతున్నాయి.

## సీనియర్ జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన తాటికొండ రాజయ్య

**జనగామ ఆగస్టు3(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి కుటుంబాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం పరామర్శించారు. ఇటీవల కృష్ణమూర్తి తల్లి మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్న కృష్ణమూర్తి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ మున్సిపట్ల విజయ్, రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్, కవాటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ROFR పట్టా భూమిని భౌతికంగా అప్పగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి వినతి

**మంగపేట ఆగస్టు03డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మండలానికి చెందిన గిరిజన రైతుకు ROFR (అటవీ హక్కుల చట్టం) కింద మంజూరైన పట్టా భూమిని భౌతికంగా అప్పగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏటూరు నాగారం ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, సంబంధిత రైతుకు ప్రభుత్వం ROFR పట్టా మంజూరు చేసినప్పటికీ ఇప్పటి వరకు భూమిని భౌతికంగా అప్పగించలేదని తెలిపారు. దీంతో రైతు తన భూమిని సాగు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి సంబంధిత భూమిని పరిశీలించి, సరిహద్దులు నిర్ధారించి, గిరిజన రైతుకు భౌతిక స్వాధీనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి రైతుకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు, సభ్యులు పాల్గొని వినతిపత్రాన్ని సమర్పించారు.



# సర్‌లో ఎక్కువ శాతం ఓటర్లు పాల్గొనేలా చూడాలి

- బీఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి రావులపల్లి రాంప్రసాద్

భద్రాచలం, ఆగస్టు 3 డిడి9 వార్త



ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో ఎక్కువ మంది ఓటర్ల వివరాల ఫారాలను తప్పనిసరిగా బీఆర్ఎస్ బీఎల్ఏలు పూర్తి చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలంలో సోమవారం బీఎల్ఏలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఈ నెల 10 వరకు గడువు పెంచినందున మిగిలిన ఓటర్లను నమోదు చేయించాలని ఆదేశించారు. ఓటర్లకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలని కోరారు. వార్డుల వారీగా క్రమం తప్పకుండా సర్ ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని, ఓటర్లకు సంబంధించి తగిన పత్రాలను సైతం సమకూర్చేందుకు, సమర్పించేందుకు బీఎల్ఏలు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, కోటగిరి ప్రబోద్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కాపూరి గోపీలు పాల్గొన్నారు.

# మచ్చలేని మహనీయుడు సున్నం రాజయ్య

- నిజాయితీ రాజకీయాలకు నిలువెత్తు రూపం సున్నం రాజయ్య
- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం, ఆగస్టు 3 (డిడి9 వార్త)



ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ, నిజాయితీతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన కోరుకున్న ఘన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సున్నం రాజయ్య ఆరో వర్ధంతి సందర్భంగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని రాజయ్య, కుంజా బొజ్జి స్తూపాల వద్ద సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సున్నం రాజయ్య అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజలను అంటిపెట్టుకొని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో సైతం తన మాతృభాషలోనే గళమెత్తి ప్రభుత్వాన్ని నిలదీసిన నాయకుడు రాజయ్య అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలంపై పడే ప్రభావాన్ని రాజయ్య ముందుగానే హెచ్చరించారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. భద్రాచలాన్ని ముంపు నుంచి కాపాడేందుకు రాజయ్య ఆమరణ నిరాహార దీక్షలు సహా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అలాగే కరకట్ట బలోపేతం, ఐదు గ్రామ పంచాయతీల విలీనం వంటి అంశాల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సున్నం రాజయ్య అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేశారని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి విశేషంగా ఉద్యమించారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ లో లీడర్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు చాట శ్రీను తేజలు పాల్గొన్నారు

# రోటరీ సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం










- రోటరీ రివర్‌సైడ్ నూతన అధ్యక్షులు డా. మల్లంపాటి నరసింహారెడ్డి
- ప్రధాన కార్యదర్శి డా. పోతరాజు ప్రశాంత్
- భద్రాచలంలో ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

భద్రాచలం, ఆగస్టు 3 (డిడి9 వార్త)

రోటరీ క్లబ్ సేవలను మరింతగా విస్తరించేందుకు నూతన కార్యవర్గం తరఫున పూర్తిస్థాయిలో కృషి చేస్తామని రోటరీ రివర్‌సైడ్ నూతన అధ్యక్షులు డా. మల్లంపాటి నరసింహారెడ్డి స్పష్టం చేశారు. భద్రాచలంలో సోమవారం రోటరీ రివర్‌సైడ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, క్షేత్రస్థాయిలో ప్రజలకు నిజంగా ఉపయోగపడే కార్యక్రమాలకే తమ ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ, రోటరీ సంస్థలన్నీ సమన్వయంతో ముందుకు సాగుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న భద్రాచలం డీఎస్పీ మాచర్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు, మెగా వైద్య శిబిరాలతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌స్టాలేషన్ అధికారి డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, రోటరీ రివర్‌సైడ్ నూతన కార్యదర్శి డా. ప్రశాంత్ పోతురాజు, కోశాధికారి దొబ్బల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ కోటేరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డా. మల్లంపాటి నరసింహారెడ్డిని పలువురు ప్రముఖులు, రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ విజ్ఞప్తి

నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :



నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలు, అత్యవసర వైద్య వసతుల కల్పనపై నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధనపాల్ సూర్యనారాయణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ సచివాలయంలో మంత్రి అధ్యక్షతన జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విస్తృతస్థాయి వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆసుపత్రి ఆధునీకరణతో పాటు పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడానికి అవసరమైన కీలక ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు బయట స్కానింగ్ ఖర్చులు తీవ్ర భారంగా మారుతున్నందున తక్షణమే ఆసుపత్రికి ఒక ఎంఆర్ఐ యంత్రాన్ని మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మృతదేహాలను భద్రపరచడానికి అదనంగా ఆధునిక మార్చురీ ఫ్రీజర్లను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ సాంకేతిక లోపాలతో సక్రమంగా పనిచేయడం లేదని, రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారంగా లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి భవనాలలో ప్రస్తుతం నెమ్మదిగా సాగుతున్న వివిధ రకాల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెరిగిన రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు కుంటుపడకుండా ఉండటానికి ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్లు, రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్లు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిపై ఆధారపడే వేలాది మంది పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనలన్నింటికీ తక్షణమే నిధులు మంజూరు చేసి ఆసుపత్రిని బలోపేతం చేయాలని కోరగా, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పెన్షన్ దరఖాస్తులు ఆగస్టు 5లోపు సమర్పించాలి

మంగపేట ఆగస్టు03డీడీ9 వార్త



జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా ఆదేశాల మేరకు మంగపేట మండల పరిధిలోని 25 గ్రామ ప ంచాయ తీల్లో విక లాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులను ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయతీ కార్యదర్శికి లేదా నేరుగా మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ బి. భద్రు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేసి ప్రచురించాలని పత్రికా ప్రతినిధులను ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు.

## డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు తన దృష్టికి తీసుకురండి

### డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి చందన



భద్రాచలం, ఆగస్టు 3 డిడి9 వార్త

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని వస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన వర్కర్లకు సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నూతనంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డైలీ వేజ్ వర్కర్ల సంఘం తరపున ఆమెకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైలీ వేజ్ వర్కర్లు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకొని రాగా డైలీ వేజ్ వర్కర్లు చాలా శ్రమపడి కష్టంతో కూడిన పనులు చేస్తున్నారని, మీ కష్టానికి మీ శ్రమకు తగ్గట్టు పెండింగ్లో ఉన్న వేతనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని ఆమె వర్కర్లకు సూచించారు. డైలీ వేజ్ వర్కర్లకు సంబంధించిన ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని యూనియన్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రాజు, మహిళా అధ్యక్షులు రమకళ, సుజాత, ఉపాధ్యక్షులు తాటి ఉమా, కార్యదర్శి సోడియం బాబురావు, సహాయ కార్యదర్శి పూణ్యం సమ్మక్క, సలహాదారుడు బత్తుల శ్రీను, ఆర్గనైజర్లు విజయలక్ష్మి, వీరాస్వామి, బాబురావు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ. మండల కన్వీనర్ కు సన్మానం

అదిలాబాద్ (డి డి 9 వార్త ) ఆగష్టు 3



తెలంగాణ రక్షణ సేన పార్టీ తలమడుగు మండల కన్వీనర్ గా నియమించబడ్డ. అర్లి గ్రామానికి చెందిన. నిమ్మల గజానాన్ ని. సన్మానించి. శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి. మొట్టె కిరణ్ కుమార్. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ మాట్లాడుతూ. పార్టీలో అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది అని చెప్పడానికి. ఇదొక నిదర్శనమని అన్నారు. ఏ రాజకీయ పార్టీలో ఉన్నా. ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు అనునిత్యం ప్రజలకు దగ్గరవుతూ. ప్రజా సేవకు అంకితం అవుతూ. పార్టీ పట్ల నమ్ముకున్న నాయకుల పట్ల. ప్రతి కార్యకర్తకు. అనునిత్యం అందుబాటులో ఉంటూ. మీరు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని. ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. సన్మాన గ్రహీత. తెలంగాణ రక్షణ సేన పార్టీ తలమడుగు మండల కన్వీనర్ నిమ్మల గజానన్. బి ఆర్ ఎస్బో థ్ అధికార ప్రతినిధికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కోటగిరి ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు మంజూరు చేయండి:

### పోచారం శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి/ఆగస్టు 03(డిడి9 వార్త):



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అవుతోందని సిబ్బంది, పరికరాలు, మౌలిక సదుపాయాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ MLA పోచారం శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్ష రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు.

## తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం



**నిజామాబాద్ జిల్లా ఆగస్టు 03( డిడి9 వార్త):**

పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని హంగర్గ గ్రామ సర్పంచ్ ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.సోమవారం పొతంగల్ మండలంలోని హంగర్గ గుట్ట అంగన్వాడీ సెంటర్ కోడ్ 318లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నీరడి భాస్కర్,గ్రామ కార్యదర్శి గంగారాం హాజరై తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్,అంగన్వాడీ టీచర్ ఎన్.శారద మాట్లాడుతూ పుట్టిన 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,తల్లిపాలు సంపూర్ణ ఆహారమని తెలిపారు.తల్లిపాల వల్ల పిల్లల్లో రోగని రోధక శక్తి పెరిగి ఎదుగుదల బాగుంటుందని,ప్రతి తల్లి తల్లిపాలను ప్రోత్సహిం చాలని సూచించారు.తల్లి పాలతో పాటు సమతు ల ఆహారం తీసుకోవడం వల్ల తల్లి,బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు.అనంతరం ఆశావర్కర్ సమత టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు.తదనంతరం సెంటర్ లోని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తల్లులు,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఐకమత్యానికి చిహ్నం వనభోజనాలు

- **హరినామ సంకీర్తనలతో మార్మోగిన శ్రీ సంత మల్లన్న స్వామి గుట్ట**

**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**

సాంప్రదాయకంగా వస్తున్న వనభోజనాలు సమాజంలో ఐకమత్యానికి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయని బెంగళూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ రాఘవేంద్ర స్వామి అన్నారు. వేల్పూర్ కు చెందిన శ్రీ గోవింద గిరి దివ్య యోగాశ్రమ వ్యవస్థాపకులు, కుండలిని జ్ఞానయోగి, అవధూత బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి శిష్యులు ఆషాడమాసం సోమవారాన్ని పురస్కరించుకుని వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ శివారులో గల శ్రీ సంత మల్లన్న స్వామి (గుట్ట) దేవాలయ ప్రాంగణంలో ఘనంగా వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో భక్తులు, శిష్యులు కలసికట్టుగా వంటలు చేసుకున్నారు. అనంతరం శ్రీ సంత మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పరమాన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సుదీర్ఘ భజన కార్యక్రమాలు, హరినామ సంకీర్త నలతో మల్లన్న గుట్ట ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో మార్మోగింది. "ఓం నమశ్శివాయ", "కరిముఖ గణరాయా", "శంకర శివా శంభో మహాదేవ" అంటూ శివుని పై ఆలపించిన భక్తి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం సిద్ధం చేసిన పంచామృతాహారాలను అందరూ కలసి సహపంక్తి భోజనాల ద్వారా స్వీకరించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**

కమ్మర్‌పల్లి మండల పరిధిలోని బషీరాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్, వార్డు సభ్యులు శేఖర్, నాయకులు బైకని మహేష్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని తామే స్వయంగా రుచి చూసి, భోజనం చాలా రుచిగా మరియు నాణ్యంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకుంటున్న ఆటలను తిలకించిన నాయకులు, కాసేపు పిల్లలతో సరదాగా ముచ్చటించి వారి చదువు, పాఠశాల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## కోన సముందర్ లో ఘనంగా 'తల్లిపాలు వారోత్సవాలు'

**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**

కమ్మర్ పల్లి మండల పరిధిలోని కోన సముందర్ గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో 'తల్లిపాలు వారోత్సవాలు' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నారులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి, దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ప్రతిరోజూ లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసి ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, పౌష్టికాహార అన్నాన్ని క్రమం తప్పకుండా తీసు కోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, సామూహిక అన్నప్రాసన మరియు గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాలను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ అరుణకుమారి, గ్రామ సర్పంచ్ రాకేష్, ఉప సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన ఎమ్మెల్యే

### ఆర్మూర్ ఆసుపత్రి సమస్యలపై వినతి

**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**



రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జిల్లా వైద్య రంగంపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గంలో నెలకొన్న ఆరోగ్య సమస్యలు, వైద్య సౌకర్యాల కొరతను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్మూర్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురవుతున్న తీవ్రమైన వైద్యుల కొరతను తీర్చడంతో పాటు సరిపడా సిబ్బందిని వెంటనే నియమిం చాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి తక్షణమే డిజిటల్ ఎక్స్-రే, అల్ట్రా సౌండ్, ఈసీజీ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ పరికరాలు, నవజాత శిశు వార్మర్లు, క్రాస్ కార్ట్స్, వీల్ చైర్లు, బెడ్లు మరియు ఐవీ సెట్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల సేకరణ గది, మెకనైజ్డ్ లాండ్రీ, కిచెన్ షెడ్ మరియు శౌచాలయాల నిర్మాణాలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవ ర్గంలోని ప్రజలకు మెరుగైన గ్రామీణ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురా వడంలో భాగంగా అంకాపూర్, పిప్రి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మచ్చర్ల గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రంతో పాటు నందిపేట్, మాక్లూర్ మండలాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంత్రికి ప్రతిపాదించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ నియోజ కవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను పరిగణ నలోకి తీసుకుని అంకాపూర్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నందిపేట్ మండలానికి కమ్యూనిటీ హెల్త్ కేంద్రాన్ని తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిం చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మిగిలిన ప్రతిపాదనలను కూడా పరిశీలించి త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుం టామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### సర్పంచ్ నలిమేళ రేవతి గంగారెడ్డి

**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**



కమ్మర్ పల్లి మండలం హసకొత్తూరు గ్రామంలో మహిళల పరిరక్షణ, సంక్షేమంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ నలిమేళ రేవతి గంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'మహిళా గ్రామసభ'ను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నలిమేళ రేవతి గంగారెడ్డి మాట్లాడుతూ.. ఏ గ్రామైనా అభివృద్ధి పథంలో పయనిం చాలంటే అందులో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళల చొరవ మరియు భాగస్వామ్యంతోనే సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో మహిళలకు ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైనా వెనువెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని ఆమె సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లార్వా వృద్ధి చెందకుండా చూస్తూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగ్గా పడటం లేదని, భవిష్యత్తులో ఇటువంటి ప్రతికూల పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రతి ఇంటికి కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళల అభ్యున్నతి మరియు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సభలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, వార్డు సభ్యులు కుందేటి శ్రీనివాస్, కల్లెడ రాణి, కాశవ్వ, జుంబరాత్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, ఏఎన్ ఎంలు సుజాత, మమత, ఆశా వర్కర్లు లావణ్య, హేమలత, అంగన్ వాడీ కార్యకర్తలు అనిత, సాయమ్మలతో పాటు గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు నూతన గోదాంను సద్వినియోగం చేసుకోవాలి



**నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**

కమ్మర్‌పల్లి మండల పరిధిలోని చౌటుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదామును సొసైటీ చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని రైతుల పంట దిగుబడులు, ఎరువుల భద్రత కోసం ఈ గోదాం ఎంతగానో ఉపయోగపడు తుందని, పరిధిలోని రైతులందరూ ఈ వసతిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి నూతన గోదాం నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించిన మాజీ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, నియోజ కవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిలకు చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహబూబ్, విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి శంకర్, సొసైటీ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బోధన్ డివిజన్ ప్రజావాణి కి ఆరు వినతులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**



బోధన్ ఆర్‌డీవో కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ ప్రజావాణి కార్య క్రమానికి ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. ఆర్‌డీవో విజయకుమారి స్వయంగా హాజరై అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 6 వినతులు నమోదైనట్లు ఆర్‌డీవో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్‌డీవో విజ యకుమారి... ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలు, బోధన్ పట్టణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన టిన్ షెడ్‌ను తొలగించడం, మున్సిపల్ పరిధిలో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టడం, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధి చేకూర్చడం మరియు కుటుంబ కలహాల పరిష్కారం కోరుతూ బాధితులు వినతులు సమర్పించారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ సంభవించి రెండు ఆవులు మృతి చెందాయని, తమను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని బాధిత రైతు ఇచ్చిన దరఖాస్తును పరిశీలించి, సంబంధిత అధికారుల క్షేత్రస్థాయి విచారణ ద్వారా బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే ఆయా శాఖల అధి కారులకు ఆదేశాలతో పంపించినట్లు వెల్లడించారు..

# ముర్రుపాలే బిడ్డకు తొలి సహజ టీకా: సీడీపీఓ నందిని







- **ఎడపల్లిలో తల్లిపాల వారోత్సవాలు.. గర్భిణులకు సీమాంతాల వేడుక**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 03 ఆగస్టు(డీడీ9 వార్త) :**

తల్లిపాలే చిన్నారి పసిపిల్లలకు శ్రీరామరక్ష అని, బిడ్డ పుట్టగానే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టాలని ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి సీడీపీఓ నందిని పేర్కొన్నారు. ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి అంగన్‌వాడీ ఉపాధ్యాయులతో కలిసి 'తల్లిపాల వారోత్సవాలు' మరియు గర్భిణులకు సీమాంతాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ నందిని మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు తాగించడం వల్ల శిశువులో రోగ నిరోధక శక్తి విశేషంగా పెరు గుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో కూర్చొని రెండు చేతులతో ఎత్తుకొని పాలివ్వాలని, ఆరు నెలల తర్వాత చంకన ఎత్తుకొని పాలివ్వడం శ్రేయస్కరమని వివరించారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వినీత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటుందని తెలిపారు. ప్రతి మంగళవారం పీహెచ్‌సీలో గర్భిణుల కోసం ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా టీకాలు, మందులు అందజే స్తామని, ఈ విషయంలో ఆశా వర్కర్ల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ దత్తాద్రి మాట్లాడుతూ... గర్భిణులు పౌష్టికాహారంతో పాటు ఆకుకూ రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తమ ఇళ్ల వద్ద ప్రత్యేకంగా తయారుచేసి తీసుకొచ్చిన పౌష్టికాహార పదార్థాలు, పిండివంటలు, ఆకుకూరలు మరియు పండ్ల ప్రదర్శనను అధికారులు తిలకించి వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణీ మహిళలకు అధికారుల సమక్షంలో సంప్ర దాయబద్ధంగా సీమాంతాల వేడుకలు నిర్వహించారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.